ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 15.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జార్ఖండ్ , గుజరాత్, ఒడిశా రాష్ట్రాలలో పర్యటిస్తారు. జార్ఖండ్‌లో ఈరోజు ఆరు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు.

2. ఉగ్రవాద నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు NIA, రాష్ట్ర ఉగ్రవాద నిరోధక బృందాల మధ్య సమన్వయం, సహకారం పెరగాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు.

3. వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను చేపట్టే తొలి దశ క్లినికల్ ట్రయల్స్ నిర్వహణ కోసం భారత వైద్య పరిశోధన మండలి పలు పారిశ్రామిక విద్యా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.

4. బుడాపెస్ట్ లో నిన్న జరిగిన చెస్ ఒలింపియాడ్ నాల్గవ రౌండ్‌లో మహిళల విభాగాలలో భారత జట్లు విజయం సాధించాయి.

**PM - JHARKHAND, GUJARAT AND ODISHA:** ప్రధానమంత్రి నరేంద్రమో దీ ఈరోజు నుంచి మూడు రోజుల పాటు జార్ఖండ్ , గుజరాత్, ఒడిశాలో పర్య టిస్తారు. మొదటగా ఈరోజు జార్ఖండ్ లో టాటానగర్ జంక్షన్ రైల్వే స్టేషన్‌లో టాటానగర్-పాట్నా వందే భారత్ రైలుతో సహా ఆరు వందే భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు. అలాగే 660 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి , జాతికి అంకితం చే స్తారు. టాటానగర్‌లో 20 వేల మంది ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ లబ్ధిదారులకు మంజూరు లేఖలను కూడా మోదీ పంపిణీ చేస్తారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ , జార్ఖండ్ బీజేపీ అధ్యక్షులు బాబులాల్ మరాండీ ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 46 వేల మంది లబ్ధిదారులకు కొత్తగా నిర్మించిన ఇళ్లకు గృహప్రవేశ కార్యక్రమం కూడా జరుగుతుందని చౌహాన్ తెలిపారు. ఈ మూడు రైళ్లలో భాగల్పూర్ , గయా, రూర్కెలా నుండి కోల్‌కతా వరకు ఉన్నాయి. టాటానగర్- పాట్నా వందే భారత్‌లో ప్రయాణించే పిల్లలతో మోదీ సంభాషిస్తారు. అత్యాధునిక వందే భారత్ రైళ్లు ఈ మార్గాల్లో కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి. ఈ రైళ్లు దియోఘర్‌లోని బైద్యనాథ్ ధామ్ ,

వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, బీహార్‌లోని బోధగయ, కాళీఘాట్, కోల్‌కతాలోని బేలూర్ మఠం వంటి పుణ్యక్షేత్రాలకు వేగవంతమైన ప్రయాణ మార్గం ద్వారా ఈ ప్రాంతంలో మతపరమైన పర్యాటకాన్ని పెంచుతాయి. అనంతరం జంషెడ్‌పూర్‌లోని గోపాల్ మైదాన్‌లో జరిగే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగి స్తారు. సమావేశానికి ముందు ప్రధాని వోల్టాస్ రౌండ్ నుంచి రోడ్ షో నిర్వహి స్తారు. రేపు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో "**ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన**" లబ్ధిదారులతో మోదీ సంభాషిస్తారు. గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో 4వ గ్లోబల్ పునరుత్పాదక ఇంధన పెట్టుబడిదారుల సమావేశం, ప్రదర్శన- రీ-ఇన్‌వెస్ట్ ను మోదీ ప్రారంభిస్తారు. అహ్మదాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. సెక్షన్ 1 మెట్రో స్టేషన్ నుంచి గిఫ్ట్ సిటీ మెట్రో స్టేషన్ వరకు మోదీ ప్రయాణిస్తారు. సాయంత్రం అహ్మదాబాద్‌లో ఎనిమిది వేల కోట్ల రూపాయల కుపైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం , శంకుస్థాపన చేస్తారు. మంగళవారం నాడు ప్రధానమంత్రి ఒడిశాలో పర్యటిస్తారు. "**ప్రధానమంత్రి ఆవాస్ యోజన- అర్బ న్**" లబ్ధిదారులతో సంభాషిస్తారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో మూడు వేల 800 కోట్ల రూపాయలకుపైగా విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి, జాతికి అంకితం చేస్తారు. **NSD**

**AMIT SHAH - NSS CONFERENCE:** ఉగ్రవాద నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు NIA, రాష్ట్ర ఉగ్రవాద నిరోధక బృందాల మధ్య సహకారం, సమన్వయం మరింత పెరగాల్సిన అవసరం ఎంతైన ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన రెండు రోజుల జాతీయ భద్రతా వ్యూహాల సదస్సు – 2024 లో మాట్లాడుతూ అమిత్ షా... 2 047 నాటికి సుసంపన్నమైన , పటిష్టమైన, అభివృద్ధి చెందిన భారతదేశం అనే ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను సాధించేందుకు కృషి చేయాలని రాష్ట్ర డీజీపీలకు విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ సంస్థల సహకారంతో సహా , ఉగ్రవాద నిరోధక చర్య లు పెంపొందించడానికి వివరణాత్మక వ్యూహాన్ని ప్రతిపాదించారు. జమ్మూ కాశ్మీర్ లో వామపక్ష తీవ్రవాదం , ఈశాన్య ప్రాంతంలో భద్రతా సమస్యలను పరిష్కరించడంలో గణనీయమైన పురోగతి సాధిం చిన్నట్టు అమిత్ షా చెప్పారు. మాదక ద్రవ్యాలు, డ్రోన్లు, ఆన్‌లైన్ మోసాలతో సహా అభివృద్ధి చెందుతున్న జాతీయ భద్రతా సవాళ్లను గుర్తించడం , అవి పెద్ద సవాళ్లుగా మారకముందే వాటిని పరిష్కరించడం ఇప్పుడు మన ముందున్న ప్రధాన సవాళ్లని అన్నారు. **NSD**

**Health – ICMR:** భారత వైద్య పరిశోధన మండలి , వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రారంభించే తొలి దశ క్లినికల్ ట్రయల్స్ కోసం పలు పారిశ్రామిక విద్య సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలను దేశీయ ఔషధ పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని అందించేందుకు ఈ చర్య

దోహదపడుతుందని భావిస్తున్నారు. కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా ... ఔషధ పరిశ్రమలు, **ICMR** మధ్య జరిగిన ఒప్పందాలను ప్రశంసిస్తూ .. ఈ చర్య ద్వారా ఆరోగ్య రంగంలో ముఖ్యమైన ముందడుగులు పడగలవని, తద్వారా అందరికీ అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలు సాధ్యమవుతాయన్నారు. **ICMR** డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ బహల్ మాట్లాడుతూ .. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా మనదేశంలో అత్యధునిక క్లినికల్ రీసెర్చ్ ను అభివృద్ధి పరిచే లక్ష్యంతో అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు. **NSD**

**J&K – terrorists:** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాద దాడులు పెరిగిన నేపథ్యంలో కిష్త్వార్, ఉదంపూర్, రాజౌరీ జిల్లాల్లో భద్రత దళాలు ఉగ్రవాద వ్యతిరేక చర్యలను ముమ్మరం చేశాయి. కిష్త్వార్ జిల్లా పింగ్ నాల్, దుగడ్డ అడవుల్లో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేస్తున్నారు. ఉగ్రవాద గాలింపు చర్యల్లో భాగంగా భద్రత దళాలు డ్రోన్ల వంటి అత్యాధునిక సాంకేతిక ఉపకరణాల సహాయాన్ని తీసుకుంటున్నాయని, అయితే చీకటి , దట్టమైన అడవు లను ఊతంగ చేసుకుని ఉగ్రవాదులు ఇంకా పట్టు చిక్కలేదని తెలుస్తోంది. **NSD**

**CHESS OLYMPIAD - ROUND 4:** బుడాపెస్ట్ లో నిన్న జరిగిన చెస్ ఒలింపియాడ్ నాల్గవ రౌండ్‌లో మహిళల విభాగాలలో భారత జట్లు విజయం సాధించాయి. ప్రారంభ విభాగంలో భారత జట్టు సెర్బియాపై విజయం సాధించగా, మహిళల జట్టు ఫ్రాన్స్ పై విజయం సాధించింది. మహిళల జట్టులో బోర్డ్ వన్‌లో ఉన్న హారిక ద్రోణవల్లి, డీమంటే కార్నెట్‌ను ఓడించింది. R. వైశాలిని- సోఫీ మిలియట్ తో డ్రాగా ముగించారు. దివ్య దేశ్‌ముఖ్ మిత్ర - హెజాజిపూర్‌పై నాల్గవ విజయం సాధించింది. అంతకుముందు తైనా సచ్‌దేవ్ నటాచా - బెన్‌మెస్‌బాను ఓడించింది. ఇక ఈరోజు జరిగే ఐదో రౌండ్‌లో మహిళల జట్టు కజకిస్థాన్‌తో తల పడుతుంది. ఒలింపియాడ్‌లో ఏడు రౌండ్లు మిగిలి ఉన్నాయి. **NSD**

**Govt – Onion:** పెరుగుతున్న ఉల్లి ధర ల నియంత్రణకు కేంద్రం పలు చర్యలు తీసుకుం టోంది. ఇందులో భాగంగా కేంద్రం, టోకు అమ్మకం పద్ధతిని అవలంబిస్తోందని , తద్వారా వినియోగదారులకు అందుబాటు ధరలో ఉల్లిపాయలు లభిస్తాయని కేంద్ర పరిశ్రమలు , వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలియజేసిం ది. వినియోగదారులకు నిరంతరాయ సరఫరా అందించే నిమిత్తం సరఫరా గిరాకీ, ధరల పరిస్థితిని బట్టి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పని చేయాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ చెప్పింది. ఈనెల 5వ తేదీన సంచార వ్యాన్ల ద్వారా వినియోగదారులకు కిలో 35 రూపాయలకు ఉల్లిపాయలు అందించారు. ఢిల్లీ , ముంబై , చెన్నై , హైదరాబాద్ ,

బెంగళూరు, కోల్ కత్తా   సహా రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టోకు అమ్మకాల ద్వారా ఉల్లిపాయలను వినియోగదారులకు అందించనున్నారు. **NSD**

**PM - JHARKHAND, GUJARAT AND ODISHA:**Prime Minister Narendra Modi will be on a three-day visit to Jharkhand, Gujarat and Odisha beginning today. Mr Modi will travel to Jharkhand today and flag off six Vande Bharat trains including Tatanagar-Patna Vande Bharat train at Tatanagar Junction Railway Station. He will also lay the foundation stone and dedicate various Railway Projects worth more than 660 crore rupees to the nation. Mr Modi will also distribute sanction letters to 20 thousand Pradhan Mantri Awas Yojana- Gramin beneficiaries in Tatanagar. Union Minister Shivraj Singh Chouhan, Assam Chief Minister Himanta Biswa Sarma and Jharkhand BJP Chief Babulal Marandi will be present on the occasion. Mr Chouhan said, Prime Minister will also transfer more than five crore rupees directly to the bank accounts of the beneficiaries through a single click. Mr. Chouhan added that a housewarming ceremony for the newly constructed houses of 46,000 beneficiaries will also be held. Prime Minister Narendra Modi will flagg off  Tatanagar - Patna Vande Bharat train in a grand and colourful ceremony at Tatanagar railway station.   Through virtual mode Mr Modi will flagg off the remaining five Vande Bharat trains. Among these three trains are from Bhagalpur, Gaya and Rourkela to Kolkata. While remaining two trains are from Deoghar to Varanasi and Brahmapur to Tatanagar railway station. Mr Modi will interact with travelling children of Tatanagar- Patna Vande Bharat.The state-of the art Vande Bharat trains will improve connectivity on these routes.These trains will boost religious tourism in the region by faster mode of commute to the pilgrimage sites like Baidyanath Dham in Deoghar,Kashi Vishwanath temple in Varanasi,Bodhgaya in Bihar ,  Kalighat and Belur Math in Kolkata.  Prime Minister is scheduled to address a public meeting at Gopal Maidan in Jamshedpur. Ahead of the meeting , the Prime Minister will hold 1.5 km road show from Voltas Round. about to Gopal Maidan.Krishna Kumar Lal, Aakashwani Samachar, Jamshedpur Tomorrow, Prime Minister will interact with the beneficiaries of PM Surya Ghar Muft Bijli Yojana in Gandhinagar, Gujarat. Mr Modi will inaugurate the 4th Global Renewable Energy Investor's Meet and Expo (RE-INVEST) at Mahatma Mandir in Gandhinagar. Prime Minister will also inaugurate Ahmedabad Metro Rail Project and take a Metro ride from Section 1 Metro Station till GIFT City Metro station. In the evening, Mr Modi will inaugurate and lay the foundation stone of multiple development projects worth more than eight thousand crore rupees in Ahmedabad.On Tuesday, Prime Minister will travel to Odisha. He will interact with the beneficiaries of Pradhan Mantri Awas Yojana - Urban. Mr Modi will also lay the foundation stone and dedicate to the nation various development projects worth more than three thousand 800 crore rupees in Bhubaneswar, Odisha.

**AMIT SHAH - NSS CONFERENCE:** Union Home Minister Amit Shah has emphasised the need for increased cooperation and coordination between NIA and State Anti-terrorism Squads to strengthen the counter-terrorism architecture. He said this while chairing the second day of the two-day National Security Strategies Conference - 2024 in New Delhi yesterday. In his remarks, Home Minister appealed to state DGPs to work towards achieving Prime Minister Narender Modi's vision of a prosperous, strong and developed India by 2047. Home Minister proposed a detailed strategy to augment counter-terrorism efforts, including cooperation with international agencies and enhance capacities to prevent terror financing. He expressed satisfaction on success in anti-Maoist efforts, and cautioned States which had recently achieved success in freeing areas of armed formations to maintain vigilance. Mr Shah underscored that substantial progress had been achieved in solving legacy national security concerns such as Jammu and Kashmir, Left Wing Extremism and North-East. He said that it was now incumbent to identify emerging national security challenges, including narcotics, rogue drones and online fraud and tackle them before they became major challenges.

**CHESS OLYMPIAD - ROUND 4:** In the Chess Olympiad 2024, the Indian teams in both the open and women's sections achieved impressive 3.5-0.5 victories in the fourth round held in Budapest yesterday. In the open section, the Indian team defeated Serbia, while the women's team triumphed over France. In the women's team, Harika Dronavalli on board one defeated Deimante Cornette. On board two, R. Vaishali was held to a draw by Sophie Milliet. Meanwhile, on board three, Divya Deshmukh secured her fourth win of the Olympiad against Mitra Hejazipour. Earlier, Taina Sachdev had defeated Natacha Benmesbah. The women's team will face Kazakhstan in the fifth round today. Seven rounds remain in the Olympiad.

**HEALTH- ICMR:** Indian Council of Medical Research (ICMR) has signed Memorandum of Agreements with Industry and Academic Partners to Advance First-in-Human Phase-one Clinical Trials. The agreement marks a pivotal step towards establishing India's self-sufficiency in clinical development and advancing indigenous pharmaceutical agents. The partnership also marks a ground-breaking entry into First-in-Human Clinical Trials for four promising molecules. Commending the strategic collaboration, Union Health and Family Welfare Minister J P Nadda, said that it is a key milestone in the pursuit of affordable and accessible cutting-edge treatments for all citizens. He noted that this initiative will help India to emerge as a global leader in healthcare innovation. Department of Health Research Secretary and Director General of ICMR, Dr. Rajiv Bahl said that this collaboration reflects the department's commitment to advancing clinical research in India through strategic public-private partnerships. He added that establishing Phase-one clinical trial infrastructure is a key component in fostering the development of indigenous molecules and cutting-edge treatments. He added that the department's vision is to expand this network further, ensuring that India continues to lead in the development of innovative and affordable healthcare solutions. Our correspondent reports that the signing of these agreements reinforces the strong partnerships ICMR has cultivated with key industry players. It underscores the institute's dedication to building a robust clinical trial ecosystem in India. The MoA will also foster capacity to develop new drugs from early-phase trials through to marketing, thereby reducing dependency on international resources, and ultimately driving the mission of affordable, high-quality healthcare for all.

**GOVT – ONION:** Commerce and Industry Ministry has said that government is adopting bulk sales strategies to ensure availability of onions to consumers at affordable price. The Ministry said, government is working closely with state governments to ensure a targeted and steady supply of Onion, based on evolving supply- demand conditions and price trends. It said, the ultimate goal of the government is to ensure that every household across the country has access to affordable onions. The Ministry said, government is committed to maintaining vigilant oversight of onion prices and continue taking proactive decisions for onion disposal in high-price centres to protect consumers from any further price escalation. The Ministry said, Centre's initiative of retail selling of Onion at subsidised rate reflecting decline in price. The retail sale of onion, at the subsidised rate of 35 rupees per kg, was rolled out with the flagging off of mobile vans on 5th of this month. The wholesale disposal has already commenced in major cities such as Delhi, Mumbai, and Chennai and will be extended to Hyderabad, Bangalore and Kolkata in coming days, and eventually to all state capitals. The Ministry said, the wholesale disposal is happening through both road transport as well as railway network. It said, this initiative will bring logistical efficiency and also reduce post-harvest losses.